పౌర హక్కులపై అవగాహన అవసరం


బషీరాబాద్: మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటస్వామి


పెద్దేముల్: సమావేశంలో పాల్గొన్న తహసీల్దార్, పోలీసులు


తాండూరు రూరల్: గోనూర్‌లో తహసీల్దార్ చిన్నప్పలనాయుడు

తహసీల్దార్ వెంకటస్వామి

బషీరాబాద్: పౌర హక్కులపై ప్రజలకు అవగాహన ఉండాలని తహసీల్దార్ వెంకటస్వామి సూచించారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో ఎస్ఐ విద్యారణ్‌రెడ్డితో కలిసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతరాజ్యాంగం దేశ పౌరులందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. వీటిపై అవగాహన పెంచు కుంటేనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. గ్రామ స్తులంతా సోదరభావంతో మెలగాలని సూచించారు. అంటరానితనం అమానుషమని.. ఎవరైన పాటిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రెండుగ్లాసుల పద్ధతి అవలంబిస్తే చర్యలు

పెద్దేముల్: ప్రతీ ఒక్కరికి హక్కులపై అవగాహన ఉండాలని తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, తాండూరు రూరల్ సీఐ రాంబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రాములు అధ్యక్షతన హక్కులపై అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. హక్కులపై అవగాహన కల్పించారు. రెండు గ్లాసుల పద్దతి అవలంబిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులను జీతాలు పెట్టుకోవడం, వెట్టిచాకిరి చేయించడం నేరం అన్నారు. బాల్య వివాహాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అన్వేష్‌రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి, నాయకులు, గ్రామస్తులు సంజీవరెడ్డి, కృష్ణతో పాల్గొన్నారు.

గ్రామస్తులంతా సమానమే

తాండూరు రూరల్: గ్రామంలోని ప్రజలంతా సమానంగా జీవించాలని తహసీల్దార్ చిన్నప్పలనాయుడు అన్నారు. శనివారం మండల పరిధిలోని గోనూర్ గ్రామంలో సర్పంచ్ గోవింద్ అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ నెలాఖరున పౌరహక్కుల దినోత్సహం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పౌరుల హక్కులకు భంగం కల్పించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరన్‌కోట్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ-2 విమల, నాయకులు శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలతో అనర్థం

కొడంగల్: మూఢ నమ్మకాలతో అనర్థాలు జరుగుతాయని ఎస్ఐ రవిగౌడ్ అన్నారు. మండల పరిధిలోని నాగారం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై అవగాహన కల్పించారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. అంటరానితనం పాటిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

కుల్కచర్ల: పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అధికారులు శనివారం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. మండల కేంద్రంతో పాటు పాటు చౌడాపూర్ మండలంలో తహసీల్దార్లు అశోక్ కుమార్, రమేశ్ పౌర హక్కులపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా జీవించాలి

మర్పల్లి: పౌర హక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మర్పల్లి తహసీల్దార్ శ్రీధర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కోట్‌మర్పల్లి గ్రామంలో సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తహసీల్దార్ పౌరహక్కుల దినోత్సవహం నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు శాంతియుత వాతావరణంలో జీవించాలని సూచించారు. రెండు గ్లాసుల పద్దతి వీడనాడాలని చెప్పారు. ఎస్ఐ అరుణ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బాల్యవివాహాలు నేరమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ తుల్జారాంగౌడ్, ఆర్ఐ దశరథ, పంచాయతీ కార్యదర్శి స్వప్న, వార్డు మెంబర్లు జైహింద్‌రెడ్డి, మైబు, నర్సింహారెడ్డి, రైతు బంధు గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, వీఓఏలు లావణ్య, కిష్టమ్మ, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.


కొడంగల్: మాట్లాడుతున్న ఎస్ఐ రవిగౌడ్

ప్రతీ వ్యక్తికి సమాన హక్కులు

దోమ: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతీ వ్యక్తికి సమానంగా ఉన్నాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తుల పట్ల, కులాల పట్ల ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రజలు పౌర హక్కులను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

శ్రీవారికి పంచామృతాభిషేకం


విశేష అలంకరణలో శ్రీవారి మూలవిరాట్టు

కొడంగల్: పేదల తిరుపతిగా పేరుగాంచిన పట్టణంలోని పద్మావతీ సమేత శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి పూలతో స్వామివారిని అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు.

పేద యువతుల వివాహానికి సర్పంచ్ సాయం


పుస్తె, మెట్టెలు అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

యాలాల: పేదింటి యువతి వివాహానికి హాజీపూర్ సర్పంచ్ ఒంగోనిబాయి శ్రీనివాస్ సాయం అందించారు. గ్రామానికి చెందిన హరిజన్ రాధిక వివాహం ఆదివారం జరుగనుంది. ఇటీవల సర్పంచ్ గ్రామంలోని పేదల వివాహానికి ఆయన పుస్తె, మట్టెలు అందజేస్తున్నారు. ఈ మేరకు శనివారం ఆయన వధువు కుటుంబ సభ్యులకు పుస్తె, మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పకీరప్ప, వెంకటయ్య, సాయప్ప తదితరులు ఉన్నారు.

నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయండి

నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

కొడంగల్: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ఈ ర్యాలీకి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి నిరుద్యోగులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ దగ్గర ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ర్యాలీ ఉంటుందని వివరించారు.

వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుతాం

ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు గుల్షన్


మాట్లాడుతున్న ఎస్‌బీ గుల్షన్

కొడంగల్ రూరల్: వచ్చే ఎన్నికల్లో ఎంఐఎం సత్తాచాటుతామని పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ అన్నారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గుల్షన్ మాట్లాడుతూ.. బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎండీ.ముర్తుజా, షేక్ రోమన్, ఎండీ.అజహార్, రమేశ్ నాయక్, ఎండీ.సర్తజ్, సయ్యద్ ముస్తాఫా, ఎండీ.జాఫర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో మహనీయుల విగ్రహాలు

బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్


శివాజీ విగ్రహాన్ని తీసుకెళ్తున్న దేవనూరు వాసులు

యాలాల: ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రతీ గ్రామంలో శివాజీ, అంబేడ్కర్, వివేకానందుడి విగ్రహాల ఏర్పాటుకు ముందుకు రావడం హర్షనీయమని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో దేవనూరు గ్రామంలో ఏర్పాటు చేయనున్న విగ్రహాన్ని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో ప్రతీ గ్రామంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల శివకుమార్, మెట్లి కృష్ణ తదితరులున్నారు.

రేపటి నుంచి విధుల్లోకి..

వీఓఏల సంఘం అధ్యక్షురాలు దీప

తాండూరు రూరల్: ఐకేపీ కార్యాలయంలో పని చేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వీఓఏ)ల సమ్మె విరమించినట్లు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు దీప, అశోక్ తెలిపారు. శనివారం ఐకేపీ కార్యాలయం వద్ద వీఓఏలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా సంఘం ఆదేశాల మేరకు సమ్మె విరమించి సోమవారం నుంచి విధుల్లో చేరుతున్నామని చెప్పారు.

చిరు వ్యాపారులకు గొడుగులు

వికారాబాద్ అర్బన్: పట్టణంలోని ప్రధాన రోడ్డులో చిరు వ్యాపారులకు రంజిత్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యులు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరువ్యాపారులు మాట్లాడుతూ.. వేసవిలో ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు ఎంపీ రంజిత్‌రెడ్డి గొడు గులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు రంజిత్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


రంజిత్‌రెడ్డి ఫౌండేషన్ నుంచి పంపిణీ చేసిన గొడుగులు

సీఎంఆర్ఎఫ్.. పేదలకు వరం


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

బషీరాబాద్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలా మారిందని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. జీవన్గీ గ్రామానికి చెందిన బాలమ్మ, రాణెమ్మ, మైలానబీకు ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆ చెక్కులను శనివారం ఎమ్మెల్సీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి, రైతు సమితి గ్రామ అధ్యక్షుడు నర్సిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రుక్మిణీ కల్యాణోత్సవం


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

కొడంగల్: పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో రుక్మిణీ శ్రీ కృష్ణుల కల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మంత్రాలయ పీఠం అధ్యాపకులు డాక్టర్ పండిత రాఘవేంద్రాచార్యులు కల్యాణోత్సవాన్ని జరిపించారు. లోక కల్యాణం కోసం వారు ఏకమైనట్లు వివరించారు. దైవ కార్యంలో శ్రీ కేశవ స్వామి ఆలయ అర్చకుడు అక్కి శ్రీనివాసామూర్తి, వెంకోబాచారీ, దేశ్‌పాండే పురుషోత్తం రావు, కొడీద్ రామారావు, లోకుర్తి జయతీర్థాచారీ, సామాజిక కార్యకర్త మురహరి వశిష్ట తదితరులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

దౌల్తాబాద్: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో 68మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయకుమార్, జెడ్పీటీసీ సభ్యుడు మహిపాల్, తహసీల్దార్ కృష్ణయ్య తదితతరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కుల్కచర్ల: కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. శనివారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో బీఆర్ఎస్ నేత యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి.. స్థానిక బీఆర్ఎస్ నేతలతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

సంఘం సభ్యులకు అండగా ఉంటాం

డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి

మోమిన్‌పేట్: పీఏసీఎస్‌లో సభ్యులుగా ఉన్న వారందరికీ సంఘం అండగా ఉంటుందని డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మేకవనంపల్లి పీఏసీఎస్ సభ్యుడు కృపా నందంఇటీవల మృతి చెందాడు. దీంతో శనివారం ఆయన కుటుంబ సభ్యులకు అంజిరెడ్డి సంఘం నుంచి రూ.9వేల చెక్కు అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. ఎరువు విత్తనాలు సంఘం నుంచే తీసుకుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బాలకృష్ణ, డైరెక్టరులు రాజు, సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.


అందజేస్తున్న అంజిరెడ్డి

ఒక్కో వార్డుకు రూ.కోటి నిధులు


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు: మున్సిపల్ చరిత్రలోనే ఒక్కో వార్డుకు ఏకకాలంలో రూ.కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత తనకే దక్కుతోందని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలో రెండవ రోజు గల్లీగల్లీకి పైలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ వార్డులో రూ.కోటి నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గానికి ఒకేసారి రూ.134కోట్ల నిధులను తీసుకువచ్చామన్నారు. అంతకు ముందు పలు వార్డులలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీపనర్సింహులు, కౌన్సిలర్లు బొబినా, శోభారాణి, విజయాదేవి, రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆసిఫ్, నాయకులు పట్లోళ్ల నర్సింహులు, హరిహర గౌడ్ తదితరులున్నారు.

ప్రభుత్వం స్పందించే వరకు ఆందోళన


తాండూరు రూరల్: పంచాయతీ జూనియర్ కార్యదర్శులకు పూలమాల వేస్తున్న పంచాయతీ సీనియర్ కార్యదర్శులు


మోమిన్‌పేట: ప్లకార్డులు ప్రదర్శిస్తున్న జేపీఎస్‌లు



బషీరాబాద్: ప్లకార్డు ప్రదర్శిస్తున్న కార్యదర్శి కుమారుడు

రెండో రోజు కొనసాగిన పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమ్మె

తాండూరు రూరల్: ప్రభుత్వం స్పందించేవరకు ఆందోళన విరమించేది లేదని పంచాయతీ జూనియర్ కార్యదర్శులు అన్నారు. మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమ్మె శనివారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదేశించిన ప్రతీ పనిని గ్రామాల్లో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తున్నామన్నారు. ఏశా ఖలో లేని విధంగా ప్రభుత్వం తమతో నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్‌తో వెట్టిచాకిరీ చేయించుకుందని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా సేవలను గుర్తించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను జేపీఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ వారి కాలాన్ని ప్రొబేషనరీగా గుర్తించాలన్నారు. 317జీఓ వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమ్మెకు పంచాయతీ సీనియర్ కార్యదర్శులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్నవారికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో లాలప్ప, అశోక్, ఫక్రోజీ, బాలకృష్ణ, కరుణాకర్, రవి, సత్యనారాయణరెడ్డి, యాదగిరి, బాల్‌రాజ్, భవాని, శివాని, సునీత, సరిత, శృతి, నవిత, అపర్ణ తదితరులున్నారు.

పే స్కేల్ అమలు చేయాలి

పెద్దేముల్: రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించేంత వరకు వెనుకడుగు వేయమని పంచాయతీ కార్యదర్శులు భీష్మించుకున్నారు. పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమ్మె శనివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కార్యదర్శులకు పే-స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన జేపీఎస్ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, హేమలత, అర్చన, స్నేహలత, వాణి, అరుణ, ఇంద్రజ, సంధ్య, సుశీల, రమేశ్, రాజు, శ్రావన్, సంజయ్, కృష్ణ, గోపాల్, మహేశ్, చంద్రశేఖర్, ఆనంద్, నరేశ్, పరమేశ్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

మోమిన్‌పేట: నాలుగేళ్ల క్రితం ఉద్యోగం పొందిన పంచాయతీ జూనియర్ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సంఘం సభ్యులు కోరుతున్నారు. ఉద్యోగం కల్పించే సమయంలో మూడేళ్లే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మరో ఏడాది పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెగ్యులరైజ్ చేయకపోవడం సరికాదన్నారు. రెగ్యులరైజ్ చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

సమ్మెకు సర్పంచ్‌ల మద్దతు

బషీరాబాద్: పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమ్మెకు శనివారం సర్పంచ్‌లు మద్దతుప్రకటించారు. మండల కేంద్రంలో చేపట్టిన దీక్షా శిబిరంలో సర్పంచ్‌లు వారికి సంఘీభావంగా దీక్షలో కూర్చున్నారు. పంచాయతీలను బలోపేతం చేయాలంటే పంచాయతీ జూనియర్ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షురాలు ప్రియాంక డిమాండ్ చేశారు. కార్యదర్శులు లేకుంటే పంచాయతీలు నిర్వీర్యమవుతాయన్నారు.

కేసీఆర్ తాత.. మా అమ్మను రెగ్యులర్ చేయ్

కేసీఆర్ తాతా మా అమ్మను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని దీక్షలో తల్లితో కూర్చున్న ఓ ఆరేళ్ల బాలుడు ప్లకార్డు పట్టుకుని కూర్చున్నాడు. తమ కుంటుంబాల సంక్షేమానికి సీఎకం హామీని నెరవేర్చాలని పంచాయతీ జూనియర్ కార్యదర్శులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భీమప్ప, విష్ణువర్ధన్‌రెడ్డి, చైల్డ్‌లైన్ ప్రతినిధి హన్మంత్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, బసంత్, ముకుంద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


మర్పల్లి: నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శులు

మర్పల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట

మర్పల్లి: పంచాయతీ జూనియర్ కార్యదర్శులుగా తాము నాలుగేళ్లు సర్వీస్ పూర్తి చేసుకున్నా ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకపోవడం సరికాదని పంచాయతీ జూనియర్ కార్యదర్శులు అశోక్, రవి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట వారు రెండో రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. తమను రెగ్యులర్ చేసే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.

రేపు డివిజన్ స్థాయి సమ్మె

తాండూరు డివిజన్‌లోని ఏడు మండలాల పంచాయతీ జూనియర్ కార్యదర్శులతో కలిసి సోమవారం తాండూరు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున సమ్మె చేస్తామని ఆ సంఘం తాండూరు మండల ప్రతినిధులు లాలప్ప, అశోక్, ఫక్రోజీ తెలిపారు. పంచాయతీ జూనియర్ కార్యదర్శులు పెద్ద ఎత్తున తరలిరవాలని పిలుపునిచ్చారు.

తైబజార్ వేలం

తాండూరు రూరల్: మండల పరిధిలోని కోత్లాపూర్ శివారులో వెలసిన రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర మే 5 నుంచి జూన్ 4వరకు నిర్వహించునున్నారు. ఈ సందర్భంగా తైబజార్ వేలం నిర్వహించారు. శనివారం ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల సందీప్‌రెడ్డి అధ్యక్షతన ఆలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. టెంకాయలు వేలం రూ.2.80లక్షలు, తైబజార్ రూ.71వేలు, పార్కింగ్ రూ.80వేలు, పప్పుదినుసులు రూ.45 వేలు, కొబ్బరి చిప్పల పోగు రూ.69వేలకు వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ బాలరాజు, ఈఓ శేఖర్‌గౌడ్, సర్పంచ్ సాయిలు, నాయకులు ప్రదీప్‌రెడ్డి, డైరెక్టర్లు సురేశ్, లక్ష్మి, మొగులప్ప, అనంతప్ప, వెంకటప్ప, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంకల్‌ను మండల కేంద్రం చేయండి


కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పూడూరు: అన్ని అర్హతలున్న కంకల్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ జిల్లా కన్వీనర్ ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కంకల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం కలెక్టర్, ఆర్డీఓ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, రవీందర్, వీరేశం, నర్సింలు, యాదయ్య, శ్రీకాంత్, నితిన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.